258) ఆహిరి

ప॥ పాయరాని పదివేలు పనులు నీకు యీ- । కాయము నీవిప్పుడైన కౌగలించుమీ ॥

చ॥ చిత్తజ తాపముచేత దిక్కువడ్డ దానం గాన । వొత్తినీతో విన్నవించ నోపంగాని ।
యెత్తిన నీ విరహాన యేమౌదునో నన్ను । చిత్తగించ యెప్పుడైన జేరంగ రమ్మీ ॥

చ॥ తరి నిన్నుంబాసి మాట తడబడే దానంగాన । నెరి నిన్నుం దూరనాడ నేరంగాని ।
యెరగొని తలచీర యెరంగకున్నప్పుడైన । కరగి మఱవక నాకడ చూడుమీ ॥

చ॥ దవ్వుల నిందాక నీకు తమకించే దానంగాన । జవ్వన మంటక మనం జాలంగాని ।
రవ్వైన వేంకట రమణ నావద్ద నిట్టే । పవ్వళించి నేడైనా బాయకుండుమీ ॥